ప్రజాశక్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఇంటర్ ఫలితాలలో 'ప్రకాశం'కు 10వ ర్యాంక్

- ఇంటర్ ఫస్టియర్‌లో 62.5 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 78.6 శాతం
- ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాలల వద్ద సందడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విద్యార్థులు మరోసారి పైచేయి సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 62.5 శాతం ఉత్తీర్ణతను సాధించారు. సెకండియర్‌లో 78.6 శాతం ఉత్తీర్ణతా శాతం అందుకున్నారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలలో రాష్ట్రంలో ప్రకాశం జిల్లా 10 ర్యాంకు సాధించింది. రాష్ట్ర విద్య, ఐటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలను శనివారం విడుదల చేశారు. ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రైవేటు కళాశాలల వద్ద యజమాన్యాలు బాణసంచా కాల్చుతూ సందడి చేశాయి.. ▶ 2లో

ఒంగోలులోని ఓ కళాశాల వద్ద బాణసంచా కాల్చుతూ సందడి

ఫస్టియర్ ఇంటర్‌లో ఉత్తీర్ణతా శాతం..

సంవత్సరం	పరీక్ష రాసినవారు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణతా శాతం	ర్యాంకు
2019	23,481	15,883	68	9
2020	23,590	13,956	59	7
2021	29,897	29,897	100	-
2022	22,567	16,136	58.5	6
2023	25,461	16,259	63.86	7
2024	17,239	12,366	71.7	15

సెకండియర్ ఇంటర్‌లో ఉత్తీర్ణతా శాతం..

సంవత్సరం	పరీక్ష రాసినవారు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణతా శాతం	ర్యాంకు
2019	26,333	14,336	54	10
2020	27,586	14,885	54	9
2021	31,760	31,760	100	-
2022	27,958	14,272	51.1	6
2023	28.091	13,507	48.8	10
2024	20,278	11,900	58.7	18

వడగండ్ల వాన

గాలివానకు లేచిపోయిన పొగాకు బ్యారెన్ రేకులు

- తడిసిన మిర్చి
- కూలిన చెట్లు
- పిసిపల్లిలో అపార నష్టం

మెయిన్ 6లో ▲

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సాగు భూములు కార్పొరేట్లకు కట్టబెట్టడం తగదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

మెయిన్ 2లో ▲

నిషేధం సరే..భరోసా ఏదీ.?

- 15 నుంచి చేపల వేట నిలిపేయాలని ఆదేశాలు
- 61 రోజులు అమలు చేయాలంటున్న మత్స్యశాఖ అధికారులు
- 'భరోసా'పై స్పష్టత లేకపోతే వేట కొనసాగిస్తామని మత్స్యకారుల హెచ్చరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఈ నెల 15 నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం కొనసాగుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులు పాటు సముద్రంలోకి చిన్న బోటు నుంచి పెద్ద బోటు వరకు వేట చేయకూడదని మత్స్యశాఖ అధికారులు ఇప్పటికే గ్రామాల వారీగా సమాచారం అందజేశారు. చేపల వేట నిషేధం ఉందని అధికారులు చెబుతున్నా.. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇవ్వాల్సిన భరోసా నగదుపై స్పష్టత కరువైంది. గత ప్రభుత్వంలో ఎన్నికల కోడ్ కారణంగా భరోసా నిలిపివేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఉన్నారని మత్స్యకారులు గుర్తుచేస్తున్నారు. అయితే దానికి సంబంధించి అధికారులు ఇప్పటికీ మత్స్యకారులకు ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదు. మత్స్యకారులకు భరోసా నగదును గత తెలుగుదేశం ప్రభుత్వంలోనూ, ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనూ అందజేశారు. చివరగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మత్స్యకారులకు రావలసిన పది వేల రూపాయల నగదును నిలిపివేయడం జరిగింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మొదటి సంవత్సరం వేట నిషేధ సమయంలో వేటకు వెళుతున్న మత్స్యకారులకు రూ.20 వేల నగదు అందజేసే విషయంపై ప్రభుత్వం నుంచి అధికారులకు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు. అయితే మత్స్యశాఖ అధికారులు మాత్రం ఈ నెల 15 నుంచి 61 రోజులు పాటు వేట నిషేధమని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులు మాత్రం వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇవ్వాల్సిన నగదు ▶ 2లో

నిషేధం సరే..'భరోసా' ఏదీ.?

ఇంటర్ ఫలితాలలో 'ప్రకాశం'కు 10వ ర్యాంక్

(మొదటిపేజీ తరువాయి)

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 20,343 మంది హాజరు కాగా 12,711 మంది ఉత్తీర్ణులై.. 62.5 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. సాధారణ కోర్సులకు 18,715 మంది హాజరు కాగా 11,798 మంది ఉత్తీర్ణులై 63 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. ఒకేషనల్ కోర్సులకు 1629 మంది హాజరు కాగా 913 మంది ఉత్తీర్ణులై 56 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. ఫస్టియర్ ఫలితాలలో రాష్ట్రంలో ప్రకాశం జిల్లా 10వ ర్యాంకు సాధించింది.

54.8 శాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ పాఠశాలలు, ఏపి మోడల్ స్కూల్స్, హైస్కూలు ప్లస్, కెజిబివి, ఎపిఎస్‌డబ్ల్యుఆర్, ఎపిటిడబ్ల్యుఆర్, ఎయిడెడ్ పాఠశాలలలో 54.8 ఉత్తీర్ణతా శాతం నమోదైంది.

సెకండియర్‌లో 78.6 ఉత్తీర్ణతా శాతం

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 17,776 మంది హాజరు కాగా 13,971 మంది ఉత్తీర్ణులై 78.6 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. సాధారణ కోర్సులకు 16,236 హాజరు కాగా 12,863 మంది ఉత్తీర్ణులై 79.2 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. ఒకేషనల్ కోర్సులకు 1540 మంది హాజరు కాగా 1108 మంది ఉత్తీర్ణులై 72 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. సెకండియర్ ఫలితాలలో రాష్ట్రంలో ప్రకాశం జిల్లా 10వ ర్యాంకు సాధించింది.

వివిధ యాజమాన్యాలలో 75.3 ఉత్తీర్ణత

ప్రభుత్వ పాఠశాలలు, ఏపి మోడల్ స్కూల్స్, హైస్కూలు ప్లస్, కెజిబివి, ఎపిఎస్‌డబ్ల్యుఆర్, ఎపిటిడబ్ల్యుఆర్, ఎయిడెడ్ పాఠశాలలలో 75.3 ఉత్తీర్ణతా శాతం నమోదైంది.

బ్రహ్మోత్సవాల్లో.. ఆధిపత్య పోరు

నిలిచిన అంకురార్పణ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ముందుగా శుక్రవారం రాత్రి అంకురార్పణ జరగాల్సి ఉంది. ఈ వేడుకలో ఆలయ ప్రధాన అర్చకులు, బ్రహోత్సవాల వరకు వంశపారపర్యంగా పనిచేసే అర్చకుల మధ్య భేదాభిప్రాయాలు కూడా పొడచూపాయి. కంకణాలు కట్టుకునే విషయమై వివాదం తలెత్తింది. ఆలయ ప్రధాన అర్చకులు మాత్రమే కంకణాలు కట్టుకోవాలని వాదించారు.

వంశపారపర్యంగా వస్తున్న తమను కూడా కంకణాలకు అనుమతించాలని వేడుకల్లో పనిచేసే పూజారులు పట్టుబట్టారు. ఈ సమస్య చిలికి చిలికి గాలి వానలా మారింది. అంకురార్పణ వేడుక అర్ధాంతరంగా ఓ గంటకు పైగా ఆగిపోయింది. వేడుకలో పాల్గొన్న జనం కూడా అసహనానికి గురయ్యారు. దేవుని వేడుకలో ఆధిపత్య పోరు చోటుచేసుకుంది. ఆలయ కార్య నిర్వహణ అధికారి గొలమారి శ్రీనివాసరెడ్డితో పాటు ఇతర పెద్దలు సర్ది చెప్పడంతో వివాదం సమసిపోయింది. ఆ తర్వాత యథావిధిగా వేడుక సాగింది.

(మొదటిపేజీ తరువాయి)

గత ప్రభుత్వం ఇవ్వకపోగా.. ఈ ప్రభుత్వం కూడా స్పష్టమైన హామీ ఇప్పటివరకు ఇవ్వలేదని దీనిపై పూర్తిస్థాయిలో స్పష్టంగా మత్స్యకారులకు చెబితేనే వేట నిషధ సమయాన్ని అమలు చేస్తామని చెబుతున్నారు. లేకపోతే అందరూ వేట కొనసాగిస్తామని అంటున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గుడ్లూరు, ఉలవపాడు, శింగరాయకొండ, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, చినగంజాం, వేటపాలెం, చీరాల మండలాల్లో సముద్రంపై ఆధారపడి మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. దాదాపు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 90 వేల మంది వరకు మత్స్యకారులు సముద్రంపై ఆధారపడి జీవిస్తున్నారు. వీళ్ల చిన్న పడవల నుంచి పెద్ద స్టీమర్ల వరకు.. సముద్రంలోకి వెళ్లి చేపల వేట చేస్తుంటారు. భరోసాపై స్పష్టమైన హామీ ఇవ్వకపోతే మత్స్యకారులందరూ సమావేశమై వేట నిలుపుదల లేకుండా కొనసాగిస్తామని కొందరు మత్స్యకారులు అంటున్నారు. మత్స్యకారులకు అందాల్సిన భరోసాపై అధికార యంత్రాంగంతో పాటు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే..

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 138/2024

కొమరోలు ప్రసాద్ .. వాది

వర్సస్

చందలూరి మహేష్ .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

చందలూరి మహేష్ తండ్రి బాల గురప్ప,
హిందూ, ప్రైవేట్ ఉద్యోగి, వయస్సు 25 సం.లు,
డోర్ నెం 8-57, మొట్టుపల్లి గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబర్ దావాలోని వాది నీనుండి పరిహారం రాగోరి పైనెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు 17-04-2025 వ తేదీ వాయిదావున్నది. కావున నీవు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 336/2024

కొమరోలు ప్రసాద్ .. వాది

వర్సస్

చందలూరి మహేష్ .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

చందలూరి మహేష్ తండ్రి బాల గురప్ప,
హిందూ, ప్రైవేట్ ఉద్యోగి, వయస్సు 25 సం.లు,
డోర్ నెం 8-57, మొట్టుపల్లి గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది నీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు 17-04-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున నీవు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.85/2023

సలింద్ర నరసమ్మ ... వాది

Vs

కాటూరి విజయలక్ష్మి ..ప్రతివాది

టు.

కాటూరి విజయలక్ష్మి భర్త కాటూరి శ్రీనువాసులు
నిర్మలా కాన్వెంట్ దగ్గర, విశ్వనాధపురం,
పొదిలి, ప్రకాశం జిల్లా.

దావా సమను

పైనంబరు వాది దావా ప్రాంసరీ నోటు పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రి కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారి నిమిత్తం తేదీ: 16-04-2025నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం 10.30 గం.ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యేడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనవలెను.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 16-04-2025
పొదిలి
తేదీ:13-04-2025 ఇట్లు

తాడికొండ రామమోహన్‌రావు
బి.ఏ.బి.యల్
అడ్వకేట్, పొదిలి, ప్రకాశం జిల్లా
సెల్:9885636729

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.ఎ.నెం: 278/2022
ఇన్
ఇ.పి.నెం: 16/2018
ఇన్
ఓ.ఎస్.నెం: 25/2014

దూదేకుల ఖాజావలి ...... పిటీషనర్

వర్సెస్

1.దిగదారి శ్రీనివాసులు మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు,

ఆర్-2: దూదేకుల మహమ్మద్ ఖాశిం అలియాస్ షేక్ మహమ్మద్ ఖాశిం, తండ్రి: సులేమాన్, నివాసం: ఇంటి నెం: 8-22, నెహ్రూ బజారు, పాట దేసువీరయ్య హాస్పిటల్ ఎదురు, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పిటీషనరు మీపైన పై నెంబరు ఇ.పిలో క్లెయిమ్ పిటీషన్ ఇ.ఎ. 278/2022ని పై కోర్టు నందు దాఖలు చేసిఉన్నారు. సదరు పిటీషన్‌లో మీకు శ్రీకోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు తేదీ:16-04-2025కి వాయిదా వేసిఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా లాయరు ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేని యెడల మీపరోక్షమున తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 16-04-2025

జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9000450215.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.135/2024

1.గుంటూరి బాబురావు మరియు వగైరాలు ..వాదులు

Vs

1.గుంటూరి కోటేశ్వరరావు మరియు వగైరాలు .. ప్రతివాదులు

టు

D2) గుంటూరి పేరయ్య తండ్రి చంద్రయ్య
కూనంనేనివారి పాలెం, చీమకుర్తి మండలం
ప్రకాశం జిల్లా.

D12) మేదరమెట్ల రవీంద్రబాబు తండ్రి శ్రీనివాసులు
నిర్మలానగర్, ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నంబరు వాదులు మీపై బాగా పంపిణి దావాను దాఖలు చేయగా మీ హాజరు నిమిత్తం వాయిదా తేదీ:21-04-2025నకు కలదు. ఆరోజున మీరు స్వయంగా గాని మరియు ప్లీడర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గం.ని.లకు పై వారి కోర్టులో హాజరై మీఆక్షేపణలను తెలపనియేడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనవలెను.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 21-04-2025
పొదిలి
తేదీ:13-04-2025 ఇట్లు

తాడికొండ రామమోహన్‌రావు
బి.ఏ.బి.యల్
అడ్వకేట్, పొదిలి, ప్రకాశం జిల్లా
సెల్:9885636729

నోటీసు
(C.P.C. Order 22 Rule 4)
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివా వారి కోర్టులో

I.A.No. 727/2022
in
O.S.No. 143/2017

Golla Rajamma …. …. Petitioner/Plaintiff
Vs
Chittela Adinarayana Reddydied hisL.Rs.
Chittela Ravanamma and 2 others
…. Respondents/Defendants

To :
R2) Chittela Ravanamma,
W/o. Late Adinarayana Reddy,
aged about 31 years, Hindu, Coolie.
R3) Chittela Vaishnavi,
D/o. Late Adinarayana Reddy,
aged about 9 years, Hindu, Student.
R4) Chittela Venkata Reddy,
S/o. Late Adinarayana Reddy,
aged about 7 years, Hindu, Student.
R3 and R4 are being minors,
Represented by their mother and Natural Guardian Chittela Ravanamma (R2).
All are Residents of Ramayapalem Village, Peddaraveedu Mandal, Prakasam District.

పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది చిట్టెల ఆదినారాయణరెడ్డి 05-02-2021వ తేదీన చనిపోయినందున, ఆయన వారసులుగా మిమ్ములను దావాలో 2,3,4 ప్రతివాదులుగా చేర్చమని సి.పి.సి. ఆర్డర్ 22 రూల్4 ప్రకారంపిటీషనరు/వాది పై కోర్టులో, పైనెంబరు ఐ.ఎ.నెం:727/2022 పిటీషను ను దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై మీకు పలుమార్లు సి.పి.సి ఆర్డర్ 22 రూల్ 4 నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణము చేత ఈ దినపత్రిక నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 17-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు ఐ.ఎ. నెం: 727/2022 పిటీషన్‌ను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 17-04-2025

కడియం రామయ్య
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం:24/2024
ఇన్
ఓ.ఎస్.నెం:178/2012

బుర్రి చిన్న వెంకటేశ్వర్లు ..... డి.హెచ్.ఆర్

వర్సెస్

పోలేపల్లి శరభయ్య వగైరాలు ... జె.డి.ఆర్స్

టు,

జె.డి.ఆర్ (1). పోలేపల్లి శరభయ్య,
తండ్రి: లింగమూర్తి
భగత్‌సింగ్ కాలనీ, జార్జి కాలేజి ఎదురుగా,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

జె.డి.ఆర్ (2). పోలేపల్లి సత్యనారాయణమ్మ,
భర్త: శరభయ్య,
భగత్‌సింగ్ కాలనీ, జార్జి కాలేజి ఎదురుగా,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.లోని డి.హెచ్.ఆర్, ఇ.పి. షెడ్యూలు ఆస్థిని కోర్టు ద్వారా స్వాధీనం పొందుటకు నిమిత్తం అండర్ ఆర్డర్ 21 రూల్ 35 సి.పి.సి. నోటీసులు పంపగా అవి మీకు ముట్టని కారణం చేత ఈ పేపరు నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 24-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలెను. లేని యెడల ఇ.పి. మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

షేక్ షహనాజ్ బేగం
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
మార్కాపురం.

గార్డియన్ నోటీసు
(C.P.C. Order 32 Rule 3)
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 728/2022
in
O.S.No. 143/2017

Golla Rajamma …. …. Petitioner/Plaintiff
Vs
ChittelaAdinarayana Reddy died hisL.Rs.
Chittela Ravanamma and 2 others
…. Respondents/Defendants

To :
R2) Chittela Ravanamma,
W/o. Late Adinarayana Reddy,
aged about 31 years, Hindu, Coolie.
R3) Chittela Vaishnavi,
D/o. Late Adinarayana Reddy,
aged about 9 years, Hindu, Student.
R4) Chittela Venkata Reddy,
S/o. Late Adinarayana Reddy,
aged about 7 years, Hindu, Student.
R3 and R4 are being minors,
Represented by their mother and Natural Guardian Chittela Ravanamma (R2).
All are Residents of Ramayapalem Village, Peddaraveedu Mandal, Prakasam District.

పై నెంబరు దావాలోని 1వప్రతివాది చిట్టేల ఆదినారాయణరెడ్డి 05-02-2021వ తేదీన చనిపోయినందున, ఆయన వారసులుగా మిమ్ములను దావాలో 2, 3, 4 ప్రతివాదులుగా చేర్చమని పిటీషను దాఖలు చేస్తూ, మీలో 3, 4 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున వారికి తల్లి అయిన 2వ రెస్పాండెంటును మైనర్ గార్డియన్‌గా అపాయింట్ చేయమని కోరుతూ పిటీషనరు పై కోర్టులో, పై నెంబరు ఐ.ఎ. 728/2022 పిటీషను దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై 2వ రెస్పాండెంట్‌కు పలుమార్లు సి.పి.సి ఆర్డర్ 32 రూల్ 3 నోటీసులు పంపగా, అవి ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక గార్డియన్ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా 17-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో 2వ రెస్పాండెంట్ స్వయముగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు ఐ.ఎ. నెం: 728/2022 పిటీషన్‌ను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 17-04-2025

కడియం రామయ్య
అడ్వకేట్, మార్కాపురం.

ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025

ఇంటర్‌లో ప్రైవేట్ విద్యార్థుల హవా

పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు

కళాశాలల వద్ద పండుగ వాతావరణం

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు మరోసారి హవాను కొనసాగించారు. ఇంటర్ ఫస్టియర్‌లో 465 మార్కులకు పైగా విద్యార్థులు సాధించారు. ఇంటర్ సెకండియర్‌లో 990 మార్కులకు పైగా విద్యార్థులు సాధించి వారి సత్తాను చాటారు. వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు అత్యధిక మార్కులు, రాష్ట్ర స్థాయి మార్కులను సాధించటంతో కళాశాలల యాజమాన్యాలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల సందర్భంగా ఆయా పాఠశాలల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

శ్రీ ప్రతిభ విద్యార్థుల జయకేతనం

ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులతో జయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి భాగంలో గోట్ల శృతి, చిమ్మిరి స్నేహ 990 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. కుమ్మర వెంకట కళ్యాణ్ రామ్ 989 మార్కులు, తుమ్మలూరు మౌనిక, శెట్టి పూజితలు 988 మార్కులు, చిన్నపరెడ్డి వెంకట త్రిష, అద్దంకి వంశీ, కుర్ర వెంకట మహాలక్ష్మి లు 987 మార్కులు, పోతు విష్ణు, అట్లా వెంకట ప్రసాద్, మల్లెల తులసీలు 986 మార్కులు, వెంకట నాగ సాయి యశోవర్ధన్, కంట జస్వంత్ లు 985 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో వెలుగు హాసిని వెయ్యి మార్కులు కాను 987 మార్కులు, దొండపాటి స్నేహ రెడ్డి 981 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఆరే సాయి ధీరజ్, మాకినేని మనోజ్, షేక్ అస్రుద్దీన్ 470 మార్కులు గాను 465 మార్కులు, కాలువ పూర్ణచంద్ర, బండారు గోపీచంద్, చల్ల శ్రావ్య, తాళ్లూరి రమ్య, ఆంధ్ర దీపిక లు 464 మార్కులను సాధించారు. బైపిసి భాగంలో దేవండ్ల పూజిత 470 మార్కులు గాను 433 మార్కులు, దాసరి వైశాలి 430 మార్కులు, పిన్నిక సంతోషిని 429 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఈఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ అభినందించారు.

శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో బత్తుల ధరణి 470 మార్కులకు 466 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎస్.భార్గవి , పి.లక్ష్మీనారాయణ పి.హృదయ బాబు 465 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. జూనియర్ బైపిసిలో జి.ఉజ్వల హర్షిణి 440 మార్కులకు గాను 431 మార్కులతో ప్రథమ స్థానం అందుకున్నారు. ఎంఈసి విభాగంలో 500 మార్కులకు 467 మార్కులు, సిఈసి విభాగంలో 500 మార్కులకు 465 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు.

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ గోరంట్ల రవికుమార్

సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో అడక మధు కిరణ్ 1000 మార్కులకు గాను 988 మార్కులు, ఎస్.కె షీరుస్నీష 988 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. వి.జాన్ తేజ, యు.శ్రావణి 986 మార్కులు సాధించి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. బైపిసి విభాగం లో కటారి హారిక 973 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంఇసిలో సుహాస్ 953 మార్కులు సిఇసిలో సింగమశెట్టి సాయి దుర్గ 959 మార్కులు సాధించి ప్రథమస్థానం పొందారు. జూనియర్ ఇంటర్‌లో 460 పైగా 39 మంది, 400 పైగా 281 మంది, సీనియర్ ఇంటర్‌లో 980 పైగా 18 మంది 900 పైగా 300 విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా పురస్కరించుకుని కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల డీన్ దాది ఆంజనేయులు, అకాడమిక్ డీన్ కరణం నారాయణ, ప్రిన్సిపల్స్ దివి రమేష్, ఎం. ఏడుకొండలు, ఎ ఒ నంబూరి శ్రీనివాసరావు, సిబ్బంది అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో ఎస్ఎస్ఎన్ హవా

ఇంటర్మీడియట్ 2025 పరీక్ష ఫలితాలలో ఒంగోలు మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో హవా కొనసాగించారని ఎస్ ఎస్ ఎన్ విద్యాసంస్థల చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఆవరణ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్.సావిని, పి జోషిత లు 470 మార్కులు గాను 465 సాధించి సత్తా చాటారన్నారు. 464 మార్కులు నలుగురు విద్యార్థులు, 463 మార్కులను ఇద్దరు విద్యార్థులు, 462 మార్కులను ఇద్దరు విద్యార్థులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వై శివానందరెడ్డి మాట్లాడుతూ 460కి పైగా మార్కులను 12 మంది విద్యార్థులు, 455కు పైగా మార్కులను 19 మంది విద్యార్థులు, 400 పైగా మార్కులను 75 మంది విద్యార్థులు సాధించాలన్నారు. 175 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు 400 పైగా మార్కులను సాధించటం తమ విద్యా ప్రమాణాలను తెలియజేస్తుందన్నారు. 90 శాతానికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ ఎస్ఎస్ఎన్ అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ వై శివానందరెడ్డి, డీన్ ఎం జనార్ధన్ రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.

ఎన్ఆర్ఐలో సత్తా చాటిన విద్యార్థులకు అభినందిస్తున్న దృశ్యం

ఎన్ఆర్ఐ విద్యార్థుల విజయదుందుభి

ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలలో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను అందుకున్నారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో సెనిగా ఇందు 470 మార్కులకు 465, మల్లెపూల శరణ్య 459, .ఎక్ కాసీర్ వలి 453ఎ చిత్తలూరి తరుణ్ 451, నగరికంటి అనంత వెంకట తరుణ్ 451 మార్కులు సాధించి సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో వెరిచర్ల నిహారి 440కి 433 మార్కులను షేక్ జబీరియా 418 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో రాయవరపు వెంకట నాగ గోదా లక్ష్మీ దేవి 1000కి 989 మార్కులు, మద్దిపాటి మేఘన 987 మార్కులు, పావురాయల మంజు అజిత శ్రీ 987 మార్కులు, కనుమూరి ప్రవల్లిక 985 మార్కులు, సన్నిబోయిన హేమలత 984 మార్కులు సాధించి ఔరా అనిపించారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో శంకరమంచి నాగ వైష్ణవి 1000కి 984 మార్కులు, పల్లె సుస్మిత రాణి 982 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 450 కి పైగా మార్కులను 38 మంది విద్యార్థులు, సీనియర్ ఇంటర్ ఎంపిసిలో 950కి పైగా మార్కులను 32 మంది విద్యార్థులు సాధించారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల డీన్ పి. సురేష్, ప్రిన్సిపల్ టి. మురళి కృష్ణ, సిబ్బంది అభినందించారు.

విజయచిహ్నం చూపుతున్న శ్రీచైతన్య విద్యార్థులు

శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఒంగోలు శ్రీ చైతన్య విద్యాసంస్థలు రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో షేక్ మహమ్మద్ ఇమాన్ 470కి 466 మార్కులు, దేవరంపాటి 465 మార్కులు సాధించారు. ఎంపిసి విభాగంలో 464 పైగా మార్కులను 10 మంది, 460పైగా 52 మంది విద్యార్థులు సాధించారు. ఒంగోలు శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు మాత్రమే 93 శాతం ఉత్తీర్ణత సాధించా సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో బత్తుల తేజస్విని, గోసుల వర్షిత సాయి లక్ష్మి 1000కి 988 మార్కులు సాధించారు. 975 పైగా మార్కులను 129 మంది విద్యార్థులు సాధించారు. 96 శాతం ఉత్తీర్ణతను విద్యార్థులు అందుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఒంగోలు బ్రాంచి డీన్ ఎం.రామకృష్ణ అభినందించారు. సహకరించిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులను ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ సాయిరామ్ యాజమాన్యం

శ్రీ సాయిరామ్ విద్యార్థుల విజయకేతనం

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలతో శ్రీ సాయిరామ్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపిసి విభాగంలో ఆవుల నవ్యశ్రీ 470 మార్కులకు గాను 465, తిరుమలశెట్టి రిషి చంద్రిక 465 మార్కులు, అరిబోయిన భానుశ్రీ 464, ఆరికట్ల భవ్యశ్రీ 463 మార్కులు, 460కి పైగా మార్కులను 22 మంది విద్యార్థులు సాధించారు. బైపిసి విభాగంలో బిఎన్ సంధ్యారాణి 440 మార్కులకు గాను 433 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపిసి విభాగంలో అంబటి రుష్మితా రెడ్డి 1000కి 980 మార్కులు, బైపిసి విభాగంలో కొర్ర నాగ శివ కిరణ్ 1000కి 983 మార్కులను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ సాయిరామ్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ కరి అంజయ్య, కరస్పాండెంట్ కె.మోహనరావు అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని, తల్లిదండ్రులను వారు అభినందించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు సమీపంలో చోటు చేసుకుంది. మద్దిపాడు ఎస్ఐ వివరాల ప్రకారం మద్దిపాడు నుంచి ఒంగోలు వెళ్లే నేషనల్ హైవే పైన హర్షిని కాలేజీ దాటిన తర్వాత ఉన్న బస్సు షెల్టర్ వద్ద సుమారు 35 నుంచి 45 సంవత్సరాలు వయసుగల ఒక వ్యక్తి మృతి చెంది ఉన్నాడని, ఆ వ్యక్తి చెస్ట్ పైన సరోజా అని పచ్చబొట్టు రాసి ఉందని ఎస్ఐ శివరామయ్య తెలిపారు. సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

పాలకేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలో పలు గ్రామాలలో ఎస్ఐ మల్లికార్జున పాల కేంద్రాలు, డైరీలను శనివారం ఇబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరు పరిసర గ్రామాలలో పాల కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ పాల కల్తీ జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి కల్తీలకు పాల్పడవద్దని కోరారు. కొన్ని శాంపిల్స్‌ని కూడా పరిశీలించారు. పాలల్లో వేసే రసాయనాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కల్తీ చేసినట్లు దొరికితే కేసులు పెట్టి జైల్లో పెడతామని హెచ్చరించారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

దెబ్బతిన్న పంటను పరిశీలించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం ఎర్రఒబనపల్లిలోని వర్షాలకు దెబ్బతిన్న బీర తోట, చందలూరులోని బొప్పాయి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో బొప్పాయి, బీర, పొగాకు, మిర్చి, కంది పంటలకు అపార నష్టం సంభవించడం బాధాకరమన్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారులకు వెంటనే పంట నష్టంపై అంచనాలు వేసి జిల్లా కలెక్టర్కు, ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆమె ఆదేశించారు. గాలివానకు నష్టపోయిన ప్రతి రైతును మన కూటమి ప్రభుత్వం ఆదుకునేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయశాఖా మంత్రి అచ్చం నాయుడును కూడా కలిసి రైతులకు న్యాయం చేస్తామన్నారు. పంట బీమా అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబనపల్లి, చందలూరు గ్రామ రైతులు, మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న బొప్పాయి పంటను పరిశీలిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

పీసీపల్లి: శనివారం మధ్యాహ్నం కురిసిన వడగళ్ల వానకు పిసిపల్లెలో అపార నష్టం జరిగింది. విపరీతంగా గాలులు, వడగళ్ళ వాన కురిసింది. పిసి పల్లిలో రోడ్డు వెంబడి వున్న బంకుల రేకులు లేచిపోయాయి. చెట్లు విరిగిపడటంతో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. పోలాల్లో ఆరబెట్టిన మిర్చి తడిసి, తీవ్ర స్థాయిలో నష్ట పోయారు. కమ్మవారిపల్లిలో పొగాకు బ్యారెన్ రేకులు లేచిపోయాయి. ప్రభుత్వ వైశాలలో ఉన్న ఓ చెట్టు, జడ్పీ హైస్కూల్ చెట్టు నేల కూలాయి.

పోషకాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

పోషకాహారంతో మెరైన ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు చెప్పారు. మండల పరిధిలోని వెల్లంపల్లి, కొలచనకోట గ్రామాలలో సిడిపిఓ ఇవాంజలిన్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు జయలక్ష్మి, పద్మావతి, శివ నాగరాజు పాల్గొన్నారు.

నాణ్యమైన బేళ్లకే అధిక ధర

ప్రజాశక్తి-కొండపి

నాణ్యమైన బేళ్లకే అధిక ధర లభిస్తుందని కొండపి వేలం నిర్వహణ అధికారి జి. సునీల్ కుమార్ అన్నారు. శనివారం అనకర్లపూడి, ముప్పారాజు పాలెం, పెరిదేపి, మిట్టపాలెం గ్రామాలకు చెందిన రైతులు 482 బేళ్లను వేలానికి తీసుకుని వచ్చారు. 342 బేళ్ళు కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో 140 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ఠ ధర కేజీ రూ.280, కనిష్ఠ ధర కేజీ రూ.240, సరాసరి ధర కేజీ రూ.260.65గా నమోదయింది. వేలంలో 17 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా వేలానికి సెలవు ప్రకటించారు.

మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్

జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కారానికి కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలతో సిపిఎం ఆధ్వర్యంలో జగనన్న కాలనీ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు. జగన్ కాలనీలో నివాసాల మధ్య సమస్యలు పరిష్కారం, మౌలిక సదుపాయాలు సాధించుకోవడాని కాలనీ అభివృద్ధి కమిటీ 20 మందితో ఏర్పాటు చేశారు. జగనన్న కాలనీలో దేవుడు చెట్టు వద్ద కాలనీ అభివృద్ధి కమిటీ ఏర్పాటు కోసం నివాసదారులతో జరిగిన సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. కమిటీ కన్వీనర్ వి ధనమ్మ, కన్వీనర్ కె రవికుమార్, గౌరవ అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, సహాయ కార్యదర్శులు కె నాంచారమ్మ, డి ఆగస్టీన్, షేక్ ఫర్హానా, దుర్గాదేవి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎ పిచ్చయ్య, కె వీరాంజనేయులు, కె వెంకట్రావు ఎపికయ్యారని తెలిపారు.

బూదవాడ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్ నాగరాణి తెలిపారు. పరీక్ష ఫలితాలు శనివారం విడుదల కాగా పాఠశాల్లో సీనియర్ ఇంటర్ బైపిసిలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఎస్‌కె సజిదా 1000కి 833 మార్కులు, ఎస్‌కె నజ్మా 712 మార్కులు సాధించారని తెలిపారు. ఎంపీసీలో కె అంజలి 647 మార్కులు సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్ లో 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఎం మేఘన 470కి 373 మార్కులు సాధించిందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా తెలుగులో 100కి 99, ఇంగ్లీషులో 100కి 90, గణితంలో 75కు 60, ఫిజిక్స్ లో 60కి 60, కెమిస్ట్రీలో 60కి 58, బోటనీలో 60కి 51, జువాలజీలో 60కి 50 మార్కులు తమ విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. తమ విద్యార్థులు గత మూడేళ్లుగా మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

పచ్చిరొట్ట ఎరువులతో భూసారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చిరుధాన్యాలు కలుపుకొని పచ్చిరొట్ట ఎరువుగా భూమిలో వెదసల్లి తద్వారా భూసారాన్ని పెంపుదల చేసుకోవచ్చుని డిపిఎం వాణిశ్రీ సూచించారు. ఐలవరంలో ప్రకృతి వ్యవసాయ విభాగానికి సంబంధించి మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో పంట పొలానికి 27రకాల విత్తనాలతో పిఎండిఎస్ కిట్స్ తయారు చేశారు. డిపిఎం మాట్లాడుతూ ప్రతి రైతు తన పొలంలో 27 రకాల విత్తనాలు చల్లు కోవాలని అన్నారు. నీలం ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ రైతులు అందరూ ఈపిఎండిఎస్ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీ మోహన్, ఎన్ఎఫ్ఎ వర్ధనమ్మ, యూనిట్ ఇన్‌చార్జిలు, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

వీల్ చైర్లు అందజేత

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ ఆధ్వర్యంలో ఇద్దరు వికలాంగులకు వీల్‌చైర్లును బహూకరించారు. స్థానిక రోటరీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏదుబాడు గ్రామానికి చెందిన ముళ్లపూడి అంకమ్మరావు, ముళ్లపూడి సాంబశివరావుకు వీల్ చైర్లు బహూకరించారు. ఈ వీల్‌చైర్‌లకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ తోడ్పాటును అందజేసినట్లు రోటరీ సభ్యులు తెలిపారు. ఇరువురు లబ్ధిదారులు రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, కోట శ్రీనివాసరావు, కారుమూడి సుబ్బారెడ్డి, పాబోలు ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

పూసపాడు డ్రీమ్స్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

జాగర్లమూడి పావనిశ్రీ

పిడపర్తి సాయి హర్షితరెడ్డి

భవనం దీపక్‌రెడ్డి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని పూసపాడు అడ్డరోడ్డులోని డ్రీమ్స్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మూడు, నాలుగు స్థానాలు సాధించి విజయ దుందుభి మోగించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470కి ఇంకొల్లు మండలం సుబ్బారెడ్డిపాలెంకు చెందిన పిడపర్తి సాయి హర్షితరెడ్డి, వంకాయలపాడు గ్రామానికి చెందిన భవనం దీపక్‌రెడ్డి 465 మార్కులు సాధించగా, మోదుగుల శైలేశ్వరి, కాసు దివ్యాంజలి, మద్దుకూరి అఖిల, యశస్విని 464 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో చెయ్యికి నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన జాగర్లమూడి పావనిశ్రీ 989 మార్కులు సాధించారు. గంటా ప్రవీణ్, పోపూరి నవ్య వెంకట్ 976 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కారకులైన కళాశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ని రాధాకృష్ణమూర్తి, కరస్పాండెంట్ పేర్ని సతీష్ చంద్ర అభినందనలు తెలిపారు.

కాలువ మరమ్మతులు పూర్తి చేయాలి : గొట్టిపాటి

ప్రజాశక్తి- బల్లికురవ

వేసవి పూర్తి అయ్యేలోపు కాలువల పూడికతీత, మరమత్తులు పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సాగునీటి సంఘాలకు సూచించారు. స్థానిక ఈర్ల గంగమ్మ తిరునాళ్లకు శనివారం ఆయన హాజరయ్యారు. అనంతరం సాగునీటి సంఘాల సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ నాటికి పంట కాలువలు నీటి పారుదలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పంగులూరు : మండలంలోని రేణింగవరంలో కస్వాపురంకు చెందిన ఉప్పుటూరి బంగారు బాబు, రామాంజనేయులు నూతనంగా ఏర్పాటు చేసిన జయ ఆగ్రో ఏజెన్సీని మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రేణింగవరం టిడిపి నాయకులు బొర్రెడ్డి ఓబులురెడ్డి మాట్లాడుతూ రేణింగవరం నుంచి అద్దంకి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని మంత్రిని కోరారు. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైనే నిలబడుతుందని, ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆగ్రో ఏజెన్సీ ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

విద్యార్థుల కోసం ప్రభుత్వ ఉపాధ్యాయుల క్యాంపెయిన్

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిల్లపల్లిలో ప్రవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులను తమ పాఠశాలల్లో చేర్పుకునేందుకు పోటా పోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రైవేటు బస్సుల్లో వచ్చి గుంపులు గుంపులుగా ప్రవేట్ టీచర్లు తల్లి, దండ్రులను కలుస్తున్నారు. మరోవైపు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి తల్లి, దండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని, ప్రవేట్ పాఠశాలలకు దీటుగా తాము బోధిస్తున్న తీరును వివరిస్తూ విద్యార్థుల కోసం క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. ఒకే గ్రామంలో రెండు బృందాలు పోటా పోటీగా ప్రచారం నిర్వహించడం ప్రత్యేకతను చటాకుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్నారు. సన్న బియ్యంతో మంచి భోజనం అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల తల్లి, దండ్రులను కలిసి పిల్లలను తమ పాఠశాలకు పంపించాలని కోరారు. తల్లి, దండ్రులను ఒప్పించి ఆరుగురు విద్యార్థులను తమ పాఠశాలకు వచ్చే విధంగా అడ్మిషన్లు తీసుకున్నామని పాఠశాల వీరాంజనేయులు తెలిపారు. తమ పాఠశాలలో ప్రస్తుతం 64 మంది విద్యార్థులు ఉండగా రాబోయే విద్యా సంవత్సరంలో 13 మంది విద్యార్థులు 8వ తరగతికి హై స్కూలుకు వెళతారని చెప్పారు. అప్పుడు విద్యార్థుల సంఖ్య 51 అవుతుందని, ఇప్పుడు విద్యార్థులను చేర్చుకొని మళ్లీ 64కు చేయటంతో పాటు 70 మంది విద్యార్థులు పాఠశాలలో ఉండే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కృషిలో తనకు తన సిబ్బంది సహకారం ఎంతో ఉందని చెప్పారు. తమ పాఠశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ఆ ఫలితాలు కొనసాగించేందుకు తమ సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. క్యాంపెయిన్‌లో ఉపాధ్యాయులు వేల్పుల ఏడుకొండలు, కేమా శ్రీనివాసరావు, నరసింహమూర్తి, శ్యామసుందరం పాల్గొన్నారు.

చెక్కులు అందచేస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న ఎనిమిది మందికి నక్క ఆనందబాబు చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. పల్లెకోన గ్రామానికి చెందిన రహిమున్నీసకు రూ.1.741లక్షలు, షేక్ సబ్రీన్‌కు రూ.41,857, చిన్నపరికుటిపాలెం గ్రామానికి చెందిన చెరుకూరి సుశీలకు రూ.66,931, పెదపులివర్రు గ్రామానికి చెందిన గుండాల శీరిషకు రూ.30,028, గొరిగపూడి గ్రామానికి చెందిన రాజేష్‌కు రూ. 55,785, భట్టిప్రోలు గ్రామానికి చెందిన కటకం సరస్వతికి రూ.37,378, బదురుల్ల బేగ్‌కు రూ.30,786, రాచూరు గ్రామానికి చెందిన సుకన్యకు రు.20వేల చొప్పున అందజేశారు.

పంగులూరు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో పంగులూరుకు చెందిన గోరంట్ల మహేంద్ర 470కు 465 మార్కులు వచ్చాయి. గుంటూరులోని నారాయణ కాలేజీలో ఎంపీసీ చదువుతున్న గోరంట్ల మహేంద్ర ఇంకొల్లు నివేదిత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 10వ తరగతి చదివాడు. ఇంటర్ నారాయణ కాలేజీలో చేరాడు. ఈ సందర్భంగా మహేంద్ర ప్రజాశక్తితో మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం జులై నెలలో చేరి డిసెంబర్ 15 వరకు జెఇఇ మెయిన్స్ శిక్షణలో ఉన్నామని, డిసెంబర్ 15 నుంచి మాత్రమే ఇంటర్ తరగతులు మొదలయ్యాయని చెప్పారు.

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - అమృతలూరు

డీఎస్సీ రిక్రూట్మెంట్ 2025కు గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ అభ్యర్థులకు ప్రభుత్వం ఆన్లైన్ ఉచిత శిక్షణ ఇస్తుందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శేషమాంబ, భట్టిప్రోలు ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ తెలిపారు. ఆన్లైన్ శిక్షణకు కలెక్టర్ ఆదేశాల మేరకు వెనుక బడిన తరగతుల సంక్షేమ సంఘం సాధికారత కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు.

నాటు సారా జోలికి వెళ్లొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

నాటు సారా జోలికి వెళ్లి సమస్యలు తెచ్చుకోవద్దని ఒంగోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె విజయ అన్నారు. నాటు సారా సమూల నిర్మూలనలో భాగంగా మండలంలోని బేతపూడి గ్రామంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు నవోదయం 2.0 ప్రచారం నిర్వహించారు. ఒంగోలు ఎన్‌ఫోర్స్ మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ జనార్దనరావు, బాపట్ల అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు, బాపట్ల ఎక్సైజ్ సిఐ పి గీతిక, ఎస్ఐలు డి ప్రభుదాస్, ఎస్ మౌనిక పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

వేటపాలెం, దేశాయిపేట గ్రామాల మధ్య గల రావూరు రోడ్డు వద్ద రొటేరియన్ ప్రత్తి మల్లికార్జునరావు, వెంకట సుబ్బమ్మ బస్ షెల్టర్ నందు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో తాగునీటి చలివేంద్రం శనివారం ప్రారంభించారు. ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ దూర ప్రాంత ప్రజలు, కార్మికులు, బాటసారులు, ప్రయాణికులకు తాగునీటి దాహార్తి నివారణ నిమిత్తం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సంఘం సెక్రటరీ సుంకర వెంకటలక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ముందు ఉండటం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, కోశాధికారి సజ్జ శ్రీధరరావు, రావి మస్తాన్‌రెడ్డి, ప్రత్తి శరత్‌బాబు, మానస, అలం, షమీ, వెంకటేశ్వరరావు, లీలావతి, రాంబాబు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - అద్దంకి

కుటుంబ కలహాల నేపథ్యంలో యువకుడు బలవంతంగా చేతి నరాలు పొద్దునైన వస్తువుతో కొసుకొని ఆత్మ హత్యయత్నానికి పాల్పడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పట్టణంలోని గరటయ్యకాలనీలో డి సంజీవరావు అనే యువకుడు నివాసం ఉంటున్నాడు. ఇంటి నుండి కాకానిపాలెం మండపం వద్దకు చేరుకొని చేతి నరాలు పాదునైన వస్తువుతో కొసుకోవడంతో అధిక రక్తస్రావమైంది. ఆ సమయంలో స్థానికులు గమనించి 108కు సమాచారం అందించగా ఈఎంటి హరిబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఎమ్మెల్యే కొండయ్య దంపతులు

రామేశ్వరాలయం దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో ఉన్న పురాతన పరశురామేశ్వర స్వామి ఆలయాన్ని శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, బాలకొండమ్మ శనివారం దర్శించుకున్నారు.

సేవా భావం కలిగి ఉండాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందు కెళ్లాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి సుభాషిని అన్నారు. ఈపురుపాలెంకు చెందిన బూదాటి సాంబశివరావు (వంట మాస్టర్ శివ) ధర్మపత్ని నాగలక్ష్మి కుమారుడు జగదీష్ పుట్టినరోజు సందర్భంగా వైద్యశాల్లోని రోగులు వారి బంధువులకు శనివారం అన్నదానం చేశారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 44 శాతం, మొదటి సంవత్సరంలో 40 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె పి రంగనాయకులు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో వి.అఖిల్ 902, బైపిసిలో జి.ఆనంద్ రాజు 883, సీఈసీలో వై.సుధీర్ 763, హెచ్ఇసిలో జి.రాంకి 869 మార్కులు సాధించినట్లు తెలిపారు.

భార్గవి హేమలత

విజయచిహ్నం చూపుతున్న శ్రీ వివేకానంద విద్యార్థులు

ఉత్తమ ఫలితాలు సాధించిన 'శ్రీ వివేకానంద'

పొదిలి: ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలలో శ్రీ వివేకానంద కళాశాల తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంది. ద్వితీయ సంవత్సరం ఎంపిసీలో షేక్ రబ్బానీ ముస్కాన్ 988/1000 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంక్‌ను సాధించారు. బైపిసిలో 988/1000 మార్కులు సాధించి రాగి మధురాగిని స్టేట్ 4వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో బొప్పరాజు నందిని 460/470 మార్కులు సాధించి స్టేట్ 6వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు. బైపిసిలో కొమ్ముల అక్షర 432/440 సాధించి స్టేట్ 4వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు. బైపిసిలో మరియా బుష్రా 430/440 సాధించి స్టేట్ 6వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాళ్ళు కుమార్, బోనం శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.



హారిక మహాలక్ష్మి రేవతి

శీలంవారి పల్లి విద్యార్థుల ప్రభంజనం

సిఎస్‌పురం రూరల్: ఇంటర్ పరీక్ష ఫలితాలలో శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో గోగు మహాలక్ష్మి 971 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కానగారి రేవతి 962 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ విభాగంలో జొన్నలగడ్డ జ్యోతి 911, బైపీసీలో మార్కులు సాధించిన లక్కీపోగు అఖిల 905, సూరి పోగు మాధురి 765 సాధించి వరుసగా రెండు మూడు స్థానాల్లో నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో నారు వెంకటేశ్వర్లు 450, కొండమల్లు శ్రావణి 437, ఆర్.కాశీ నాగేశ్వరి 411, పి. ప్రియాంక 401 సాధించారు. బైపీసీలో వరుసగా 341, 336 మార్కులు సాధించిన డి.జాను, కే. మౌనికలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నాగినేని తిరుపతయ్య, ఎస్.ఎం.సి చైర్మన్ మూరం మస్తానయ్య, డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు అభినందించారు.

ప్రతిభ చాటిన కేజీబీవీ విద్యార్థులు

ఇంటర్ పరీక్ష ఫలితాలలో స్థానిక కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 908 మార్కులతో కే.హారిక, మొదటి సంవత్సరం ఫలితాలలో 400 మార్కులతో సునీత ప్రథమ స్థానాలు సాధించారు.

టంగుటూరు: ఇంటర్ ఫలితాల్లో 94.7 శాతం ఉత్తీర్ణత సాధించిన గురుకుల విద్యార్థులకు మంత్రి స్వామి ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. గతం కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు.

'గీతాంజలి' విద్యార్థుల హవా

దర్శి: గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ వి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఎంపిసి మొదటి సంవత్సరంలో కె.పూజిత 464, వై.రమ్య 462, జివి.రజని 459, ఎస్‌కె.సల్మాన్ 457, ద్వితీయ సంవత్సరంలో జివి.సునీత 986, బి.పూజత 984, బి.పావని 984, కెవి.రాజశేఖర్‌రెడ్డి 983 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ వి.సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లు రవికాంత్‌రెడ్డి, రమణారెడ్డి, ఆదినారాయణ, సిబ్బంది అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న 'పొట్టి శ్రీరాములు' అధ్యాపకులు

'పొట్టి శ్రీరాములు' విద్యార్థుల ప్రభంజనం

శ్రీ పొట్టిశ్రీరాములు విద్యాసంస్థలలోని శ్రీకాటంరాజు జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. మొదటి సంవత్సరం ఎంపీసీలో కొంకాలవెంకట నాగలక్ష్మి 458, ఓడల ఏడుకొండలు 444, సిఇసిలో గన్నెపూడినంద 443, అంకసాని వెంకటేష్ 442 సాధించారు. జూనియర్ బైపీసీలో చెరుకుపల్లి సద్గుణ 384, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఓబులాపురం అనిత 926 మార్కులు సాధించారు.

అత్యధిక మార్కులు సాధించిన 'మాస్టర్స్' విద్యార్థులు

విజయ పథంలో 'మాస్టర్స్' విద్యార్థులు

మాస్టర్స్, డివిఎస్/కళాశాల విద్యార్థులు విజయ పథంలో దూసుకెళ్తున్నట్లు ఆ కళాశాల చైర్మన్ ఎన్.సుధాకర్‌రావు, డైరెక్టర్లు నక్కల పోతురాజు, పసుపులేటి ఆంజనేయులు తెలిపారు. కోలా శాంతి 990 మార్కులు, మద్దికుంట్ల శ్రీకాంత్ 988, గూడాల లక్ష్మి 986, పగడాల గోపి 986 మార్కులు సాధించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఘూన్సీ కళాశాల అధ్యాపకులు

ఘూన్సీ మహిళా జూనియర్ కళాశాల విజయదుందుభి

ఝాన్సీ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుబి మోగించినట్లు వై.శివశంకర్ తెలిపారు. ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో దొండ్లేటి శైలజ 466 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో కె.ఆదినారాయణ 461 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఇంటర్ సెండర్ ఇయర్‌లో ఎంపిసి విభాగంలో గోగులమూడి పావని 970 మార్కులు సాధించారు. బైపిసిలో అంజలి 958 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధినేత డాక్టర్ బి.కోటిరెడ్డి, డాక్టర్ ఝాన్సీ అభినం దించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వై.శివశంకర్, ఎఓఎల్ శ్రీనివాసరావు,, బిఇడి ప్రిన్సిపల్ టివి.సురేష్‌కుమార్, పాల్గొన్నారు.

పీసీపల్లి జిజెసిలో 84 శాతం ఉత్తీర్ణత

దుర్గా భవాని

పీసీపల్లి: పిసిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎస్.విజయ శంకర్ తెలిపారు. ఎంపీసీ ఆర్.దుర్గాభవాని 903 మార్కులు సాధించిందన్నారు. మొదటి సంవత్సరం సీఈసీలో 434 మార్కులతో ఎన్.రోహిని, 403 మార్కులతో ఎంపీసీలో కే.శంకర్ కాలేజీలో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో అత్యధిక మార్కులు రావడం పట్ల కాలేజీ ప్రిన్సిపాల్‌ను అధ్యాపకులను, మంచి మార్కులు సాధించిన విద్యార్థులను స్థానికులు అభినందించారు.

అత్యధిక మార్కులు సాధించిన శ్రీగౌతమి విద్యార్థులు

'శ్రీ గౌతమి' విద్యార్థుల విజయభేరి

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారు. ఎంపిసిలో గుడిపాటి బన్నీ 982 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, 977 మార్కులతో వి.శేశి రేఖ ద్వితీయ స్థానం, 971 మార్కులతో సిహెచ్ వాసంతి తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 470కి 455 మార్కులతో వెంకట నరేంద్ర ప్రథమ స్థానం, 449 మార్కులతో ధనుష్ ద్వితీయ స్థానం, 445 మార్కులతో చైతన్య కుమార్ తృతీయ స్థానం సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ అద్భుత ఫలితాలపై శ్రీ గౌతమి విద్యాసంస్థల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటక త్రిపురారెడ్డి, అధ్యాపక సిబ్బంది విద్యార్థులను హృదయ పూర్వకంగా అభినందించారు.

దోర్నాల మోడల్ స్కూల్‌లో..

శివ గాయత్రి

పెద్దదోర్నాల: దోర్నాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో కంభాలపల్లి శివ గాయత్రి 952 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సీనియర్ ఇంటర్‌లో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో మొదటి సంవత్సరం 27 మందికి 17 మంది, ద్వితీయ సంవత్సరం 11 మందికి 10 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపి మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం 53 మందికి 43 మంది, ద్వితీయ సంవత్సరం 33 మందికి 33 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం ఎంపిసీలో పూజిత 377, బైపిసిలో ఎం.భార్గవి 398, ఎంపిపిలో జి.సుజాత 402 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపిసీలో కె.శివగాయత్రి 952, బైపీసీలో ఫాతిమాబి 840 మార్కులు సాధించారు.

పొన్నలూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడయట్ మొదటి సంవత్సరంలో కె.మధురవాణి సిఇసిలో 472 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో కె.అభిషేక్ ఎంపీసీలో 928 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు.

ఇంటర్మీడియట్లో 100 శాతం ఉత్తీర్ణత

కురిచేడు: కురిచేడులోని కేజీబీవీ ఒకేషనల్ కాలేజీలో ఎంఎల్‌టి గ్రూపులో 25 మందికి 25 మంది పాసయ్యారని ప్రిన్సిపల్ ఎస్.పద్మావతి తెలిపారు. షేక్ నోసియా 1000 మార్కులకు గాను 960 మార్కులు, రెండో సంవత్సరంలో టి.నందిని 948 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో నిషా 479, నాగమల్లేశ్వరి 450 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు.

ర్యాంకులన్నీ స్మార్ట్ జెన్ కాలేజీ కైవసం

శింగరాయకొండ: శింగరాయకొండలోని స్మార్ట్ జెన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 99% ఉత్తీర్ణతతో పాటు పల్లెపాటి స్వాతి 932, వి.తిరుపతమ్మ 915, ఎస్‌కే రేష్మ 902, ఎస్‌కే అబిదా బేగం 901 సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో 95 శాతం ఉత్తీర్ణతతో పాటు గడ్డం ప్రసన్న 464/500, కె.నాగ వినీషా 445, దాసరి మాధవి 442, ఆర్.పూజిత 441 మార్కులు సాధించారని తెలిపారు సీనియర్ ఎంపీసీలో కే.జీవన్ క్రాంతి 903/1000, డి.హర్షిత 892 కే.యుగంధర్ 865 మార్కులు, జూనియర్ ఎంపీసీలో డి.హిమప్రియ 453/470, ఎం.దివ్యశ్రీ 448, సాయి నేహ శ్రీ 443తో పాటు 40 మందిలో 11 మంది 420కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ సీఈసీలో కె.అఖిల 466/500, ఎం.అఖిల 445 సాధించగా జూనియర్స్‌లో పి.అనూష 419/500తో పాటు అకౌంట్స్‌లో 99/100, ఎం.సుస్మిత 414 చంద్రశేఖర్ అకౌంట్స్‌లో 99/100 సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ పి.శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

పాకల హైస్కూల్ విద్యార్థినికి స్వీటు తినిపిస్తున్న అధ్యాపకులు

పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో సిఇసి గ్రూప్‌లో 10 మంది పరీక్ష వ్రాయగా 9 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో సిఇసి గ్రూప్‌లో 8 మంది పరీక్షలు వ్రాయగా ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం సిఇసిలో వాయల అక్షయ 878 మార్కులు, కోడూరి తిరుపతమ్మ 867 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సిఇసిలో వాయల రజిత 443 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థినులను ప్రిన్సిపాల్ డి.వి.యస్. ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

సాయి ఒకేషనల్ విద్యార్థుల ప్రభంజనం

రాజేష్ వెంకట స్వప్న

గిద్దలూరు: పట్టణంలోని సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. వెటర్నరీ కోర్సులలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను కొమరోలు వెంకట స్వప్న 484 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో రెండో స్థానంలో నిలిచింది. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో ఇరగనబోయిన రాజేష్ 961 సాధించినట్లు ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొండేటి రాజా తెలిపారు.

దివ్య కీర్తి ప్రవళిక

హెప్సీబా బ్లెస్సీ

కొండపి: ఇంటర్ పరీక్షా ఫలితాలలో గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 100 శాం ఉత్తీర్ణత సాధించారన్నారు. చుండి దివ్య బైపీసీలో 965, పి.కీర్తి ఎంపీసీలో 962 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. జూనియర్ ఇంటర్లో ఎం.శిరీష ఎంపీసీలో 470కి 449, సిహెచ్.బ్లెస్సి 470 కి449, బైపీసీలో జి.మహేశ్వరి 440కి 423 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ బైపీసీలో కుంచాల ప్రవళిక 440కి 429 మార్కులు పసుమర్తి హెబ్సిబా 425 మార్కులు, మోరపాకుల దివ్యశ్రీ 425 మార్కులతో సత్తా చాటారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో అంజలి 894 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు.

ప్రతిభ చాటిన చాణక్య విద్యార్థులు

దివ్యశ్రీ రాజ్‌కుమార్

కొండపిలోని చాణక్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. వంకదార దివ్యశ్రీ ఎంపీసీలో 937, కార్తీక్‌రెడ్డి 925 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో రాజ్‌కుమార్ ఎంపీసీలో 470కి 440 సాధించారు. కె.ఉప్పలపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 8 మంది ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ బైపీసీలో శాలినికి 440కి 368 మార్కులు, ఎంపీసీలో దుర్గశరణ్య 470కు 348 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో మదులత 874 మార్కులు, బైపీసీలో అంజలి 848 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు అధ్యాపకులు అభినందించారు.

గురుకులంలో నూరుశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని అంబేద్కర్ నగర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల సీనియర్ ఇంటర్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం లక్ష్మీ నారాయణ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 44 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 57 మంది పరీక్షలు రాయగా 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి నట్లు పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో టి కుమార్ వెయ్యికి 945 మార్కులు, బైపీసీలో కె రత్నబాబు 932 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంపీసీలో బి కార్తీక్ 470కి 447, బైపీసీలో డి కార్తీక్ 440కి 411 మార్కులతో తొలి స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

టి కుమార్ 945

మాట్లాడుతున్న వనమ రామకృష్ణారావు

ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం

బీటెక్ సైబర్ సెక్యూరిటీ విద్యార్థులు ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సెయింట్ ఆన్స్ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు విద్యార్థులకు సూచించారు. సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో బీటెక్ సైబర్ సెక్యూరిటి ఆఖరి సంవత్సరం విద్యార్థులకు శనివారం వీడ్కోలు సభ నిర్వహించినట్లు కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు, డాక్టర్ సిఎస్ రావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి పాల్గొన్నారు.

కేకు కట్ చేస్తున్న టిడిపి కార్యకర్తలు

గూడపాటి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, గూడపాటి శ్రీనివాసరావు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. పోటుమెరక సర్పంచ్ కాగితాల హనుమ ప్రసాద్ ఆధ్వర్యంలో కేకు కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. హనుమ ప్రసాద్ మాట్లాడుతూ టిడిపిలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, చిల్డ్రన్స్ హోంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వడ్డీ లక్ష్మీజి, జమీర్ పాల్గొన్నారు.

సరస్వతమ్మ నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

చిన్నగంజాం మండలం గొనసపూడి గ్రామానికి చెందిన విక్రం సరస్వతమ్మ శుక్రవారం మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్ర దానం చేశారు. గుంటూరు పెదకాకాని శంకర్ నేత్రవైద్యశాల వైద్యులు శనివారం కార్నియాను సేకరించారు. ఆమె కుమారుడు, కోడలు విక్రం వెంకటరావు, సంపూర్ణమ్మ, మనుమళ్లు యువ పారిశ్రామిక వేత్తలైన విక్రం నారాయణరావు, అజయ్ బాబు, సర్పంచ్ విక్రం దీప్తి ఉన్నారు. ఇంకొల్లు రోటరీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహనరావు, రోటరీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ ఆమె కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

విక్రమ సరస్వతమ్మ

సిపిఎం నాయకుడిపై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని చింతలంక గ్రామంలో పేదలకు ఇచ్చిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్న ఉప్పు వెంకటేశ్వర్లు తప్పు చేస్తున్నాడని ప్రశ్నించినందుకు సిపిఎం నాయకులు తోడేటి సురేష్‌పై దాడి చేయడం హేయమైన చర్యని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు టి కృష్ణమోహన్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పొందుతున్న సురేష్‌ను సిపిఎం నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్, సిపిఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకట రామయ్య మాట్లాడుతూ ఉప్పు వెంకటేశ్వర్లు చాలా కాలంగా పేదల బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసున్నారని, ఈ నేపథ్యంలో తోడేటి సురేష్ కూడా డీలరే కావడం, అక్రమంగా పేదల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించినందుకు ఉప్పు వెంకటేశ్వర్లు, అతని కుమారులు దాడి చేశారని అన్నారు. వెంటనే రేషన్ బియ్యం అక్రమ కొనుగోలు చేస్తున్న వెంకటేశ్వర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుని, దాడి చేసి గాయపరిచినందుకు అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేస్తున్న వెంకటేశ్వర్లపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

తోడేటి సురేష్‌ను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

శ్రీవిజ్ఞాని విజిఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - బాపట్ల

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో శ్రీ విజ్ఞాని విజిఆర్ఎం విద్యా సంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని విద్యాసంస్థల నిర్వాహకులు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో డి గాయత్రి వెయ్యికి 988, సీనియర్ బైపీసీలో డి రంజిత 965, జూనియర్ ఎంపీసీలో జి సాత్విక్ 463, జూనియర్ బైపీసీలో ఎ ఉమాదేవి 434 మార్కులు సాధించినట్లు తెలిపారు. సాధారణ, మధ్య తరగతి కుటుంబ నేపద్యం నుండి వచ్చిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల విద్యార్థులను విజిఆర్ఎం కళాశాల డైరెక్టర్లు అంబటి మురళికృష్ణ, అంబటి గిరిధర్ కుమార్, ఆదేళ్ళ విజయ కుమార్, సలహాదారులు గొలకారం రామారావు అభినందించారు.

డి గాయత్రి

డి రంజిత

జి సాత్విక్

ఎ ఉమాదేవి

ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధావి విజయభేరి

ప్రజాశక్తి - చీరాల

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శ్రీ మేధావి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు విజయకేతనం ఎగరేశారని కళాశాల డైరెక్టర్ ఎంవి దుర్గాకుమార్ పేర్కొన్నారు. కళాశాల ఆవరణలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సీనియర్ ఎంఇసిలో మురికిపూడి ఎస్ఎల్ హర్షిత 974 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం, ఎంపిసిలో టాటా దాక్షిణ్య 968, బైపిసిలో పి జోష్ణ 983, జి శ్వేత 983, సిఇసిలో సాయి శ్రీ లహరి 939 మార్కులు సాధించి పట్టణ ప్రథమ స్థానం, ఎంఇసిలో మురికిపూడి వి కార్తీక్ 490 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం, ఎంపీసీలో గోలి యమున 465, బైపీసీలో పిన్నబోయిన చంద్రిక 431, సీఈసీలో కంచర్ల డేవిడ్ రాజు 436 మార్కులు సాధించి టౌన్ బెస్ట్‌గా నిలిచారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించేందు కు కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి సత్యనారాయణ, ఎఒ సిహెచ్ అవినాష్, అహ్మద్, గోపి కృష్ణ పాల్గొన్నారు.

విజయ కేతనం చూపిస్తున్న శ్రీమేధావి విద్యార్థులు

శ్రీ గౌతమీ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - చీరాల

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శ్రీ గౌతమి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. స్థానిక శ్రీ గౌతమి కళాశాల ప్రాంగణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో కళాశాల డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి) మాట్లాడారు. తమ విద్యార్థుల ఫలితాలే విద్యా బోధనకు నిదర్శనమని అన్నారు. శ్రీ గౌతమీ కళాశాల అన్ని విభాగాల్లో నిలకడైన, ఘనమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో దుబ్బు సాహితి, బి పూర్ణపృథ్వి 465 మార్కులు సాధించి అగ్ర స్థానంలో నిలిచారని, బి చంద్రిక, డి గీతికా, ఎస్‌కె రిజ్వానా, జె చరిత, ఎస్ కౌషిత సాయినాగ 464 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. జూనియర్ బైపిసిలో కె చంద్రిక 434 మార్కులతో టౌన్ ఫస్ట్, ఆర్ స్నేహిత 433 మార్కులతో టౌన్ సెకండ్ సాధించారని అన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వై జయదుర్గ, పి యోగానంద్ 988 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా వై కార్తీక్ మహేంద్రరెడ్డి 987, కె యామిని 985 మార్కులు సాధించారని అన్నారు. సీనియర్ బైపిసిలో సజ్జా చైతన్య వాణి, డి కమల కుమారి 982 మార్కులతో టౌన్ ఫస్ట్, ఎ వివేక్ వర్ధన్ 971 మార్కులు సాధించారని అన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులు, బోధించిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

వై జయదుర్గ (988)

పి యోగానంద్ (988)

దుబ్బు సాహితీ (465)

బి పూర్ణపృథ్వి (465)

కామ్రేడ్ మాకినేనికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

బసవపున్నయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిపిఎం నేత మాకినేని బసవపన్నయ్య 33వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ బసవన్నయ్య జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన చీలికల సందర్భంగా సిపిఎం ఆవిర్భావం కోసం కృషి చేశారని, అంతే కాకుండా సిపిఎం దిశానిర్దేశాన్ని రూపొందించారని అన్నారు. తొలుత బసవన్న చిత్రపటానికి సిపిఎం సీనియర్ సభ్యులు ఆకురాతి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పి మనోజ్, జి నాగరాజు, కె రామస్వామి, డి సత్యనారాయణ పాల్గొన్నారు.

టాపర్ సమీరాను అభినందిస్తున్నా కళాశాల సిబ్బంది

టాపర్‌గా ప్రభుత్వ కళాశాల విద్యార్థి

ప్రజాశక్తి - పర్చూరు

ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో మండల కేంద్రంలోని బిఎఆర్ అండ్ టిఎ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని షేక్ సమీరా వెయ్యికి 975 మార్కులు సాధించి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగంలో టాపర్‌గా నిలిచారు. కళాశాల ఆవరణలో విద్యార్థిని సమీరాను కళాశాల ప్రిన్సిపల్ సజ్జ శేషు కుమారి, కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ కళాశాల్లో సీనియర్ ఇంటర్ పరీక్షలకు 38 మంది విద్యార్థులు హాజరుకాగా 21 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్లో 38 మంది పరీక్షకు హాజరు కాగా 20మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సీనియర్ ఎంపీసీలో వెయ్యికి 959మార్కులతో సారిక అనే విద్యార్థిని, సీనియర్ సీఈసీ విద్యార్థి మునీర్ వెయ్యికి 810, జూనియర్ సిఇసిలో కోటేశ్వరావు 459, అఖిల్‌కు 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంపీసీలో బషీరుల్ల 420, బైపీసీలో అనూష 405 మార్కులు సాధించినట్లు తెలిపారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కొల్లా నరేంద్ర కుమార్, పాబోలు ఉదయభాస్కర్ అభినందించారు.

జాతీయ క్రికెట్ జట్టుకు నాగండ్ల యువకుడు ఎంపిక

ప్రజాశక్తి - ఇంకొల్లు

నేపాల్‌లో జరుగనున్న జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ క్రికెట్ పోటీలకు మండలంలోని నాగండ్లకు గ్రామానికి చెందిన గాలి సంతోష్ అనే యువకుడు ఎంపికయ్యాడు. ఇంటర్నేషనల్ ఇండో నేపాల్ టి20 ఛాంపియన్షిప్ అండర్ 19 పోటీలకు యువకుడు ఎంపికయ్యాడు. ఈ మేరకు ఎంపికకు సంబంధించిన ధ్రువీకరణ పత్రంను ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ క్రికెట్ డెవలప్మెంట్ ట్రస్ట్ అసోసియేషన్ పత్రాన్ని అధికారికంగా పంపించారు. మే 26నుంచి 31 వరకు ఇండియా టీం తరపున ఛాంపియన్షిప్ పోటీల్లో బ్యాట్స్‌మెన్, ఆల్ రౌండర్ అయిన సంతోష్ పాల్గొంటున్నాడు. సంతోష్ డీసీఎంఆర్ కాలేజీలో చదువుతున్నాడు. కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులతో పాటు నాదెండ్ల గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

క్రికెటర్ సంతోష్

ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025

ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల బారి నుండి పేదలను కాపాడండి

సిహెచ్ గంగయ్య,
సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు పెచ్చుమీరాయి. పేదలు, బలహీనవర్గాల ఆర్థిక అవసరాలు ఆసరా చేసుకుంటున్నారు. గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని పేదలకు ప్రభుత్వం కట్టించిన పక్కాగృహం లేదా ఇంటి స్థలాలను తాకట్టు పెట్టుకుంటున్నారు. అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి వేధింపులకు గురి చేస్తున్న ఘటనలు జిల్లాలో తరచుగా వెలుగు చూస్తున్నాయి. ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల బారి నుండి పేదలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాల్సిఉంది.

భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన గిరిజన మహిళ బాణావత్ పార్వతి (45) ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు ఇటీవల బలైంది. గత ఫిబ్రవరి నెలలో జె పంగులూరు మండలం బైటమంజులూరులోని దళిత మహిళ ఐఐఎఫ్ఎల్ కంపెనీ వేధింపులు తాళలేక పోలీస్ స్టేషన్‌కి వెళ్ళింది. ఇలా జిల్లాలో అనేక గ్రామాల్లోని పేదలు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల వేధింపులకు, అధిక వడ్డీలకు బలవుతున్నారు. వేధింపులు బరించలేక కొంతమంది ఊరు విడిచి వెళ్ళిపోతున్నారు.

ఇటీవల జిల్లాలో ఇళ్ళు తనఖా పెట్టుకుని రుణాలు ఇచ్చే ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అప్పు ఇచ్చేందుకు వారికున్న ఇంటిని, ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఈ పద్ధతిలో రుణం తీసుకునేందుకే రూ.50వేల నుండి రూ.లక్ష వరకు ఖర్చు అవుతుంది. తాము ఇచ్చే రుణం కోసం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాలు, ఇళ్లను తనఖా పెట్టుకుంటున్నారు. చెక్ బుక్ తీసుకుంటారు. నెలవారీ కిస్తీలు కట్టే విధంగా రుణం ఇస్తున్నారు. రుణ చెల్లింపు వాయిదా గడువు దాటితే రూ.150 నుంచి రూ.500 వరకు పెనాల్టి, రోజుకు అదనంగా రూ.25 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. ఒక నెల కిస్తీ కట్టడం ఆలస్యమైతే రికవరీ ఏజెంట్లు వచ్చి వేధింపులకు గురిచేస్తున్నారు. రుణ గ్రస్తుల ఇళ్ళకు తాళాలు వేయడం, ఇంట్లో సామాన్లు బయట వేయడం వంటి దౌర్జన్యాలు చేస్తున్నారు. దీంతో బాధితులు అవమానం తట్టుకోలేక ఆత్మహత్యలకు పూనుకోవడం జరుగుతుంది.

ఇన్ని ఇబ్బందులు ఉన్నా కౌలు రైతులు, అసంఘటిత రంగ కార్మికులు రుణాల కోసం వెళుతున్నారు. వ్యవసాయంలో వస్తున్న నష్టాలు, ఆగిన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడం కోసం, బయట అప్పులను తీర్చడం కోసం, ఇతర కుటుంబ అవసరాల కోసం అధిక వడ్డీలైనా భరించి రుణాలు తీసుకుంటున్నారు. ఇటీవల వ్యవసాయంలో కౌలు రైతుల సంఖ్య పెరిగింది. ముఖ్యమంత్రి మాటల్లోనే 70 నుండి 80 శాతం దాకా వ్యవసాయంలో కౌలు రైతులు ఉన్నారు. వీరికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. అనివార్యంగా ప్రైవేట్ అప్పులకు వెళ్లవలసి వస్తున్నది. పెరిగిన ఖర్చులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల నష్టాల పాలవుతున్నారు. గ్రామంలో ధనిక రైతులు, ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో, ఇతర అప్పులు తీర్చడం కోసం ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దగ్గర అప్పులు తీసుకుంటున్నామని కొంతమంది కౌలు రైతులు చెబుతున్నారు. ఫైనాన్స్ కంపెనీలురుణం ఇచ్చే సమయంలో రూ.2 వడ్డీ అని చెబుతున్నారు. కాని రూ.5 నుండి రూ.8 వరకు వడ్డీ అవుతుంది. కౌలు రైతుకు కార్డులు, రుణ సౌకర్యం కల్పిస్తే కొంత ఉపశమనం కలుగుతుంది.

ఫైనాన్స్ కంపెనీలు రుణ బకాయిల వసూలు కోసం రికవరీ ఏజెంట్లను నియమించుకుని వారి ద్వారా బకాయిలను వసూలు చేస్తున్నారు. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం ఇళ్లకు తాళాలు వేయడం, సామాన్లు బయట వేయడం, అమర్యాదగా మాట్లాడడం చేయకూడదు. కానీ ఇవేమీ పాటించటం లేదు. ఈకారణంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. గతంలో షేర్, స్పందన వంటి మైక్రో ఫైనాన్స్ సంస్థలు మహిళలకు పెద్ద ఎత్తున అప్పులు ఇచ్చి అధిక వడ్డీలు వసూలు చేశాయి. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. గతంలో ఇది రాష్ట్రవ్యాప్త సమస్యగా మారింది. ప్రస్తుతం ఇదే తీరులో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు పేదలకు రుణాలు ఇచ్చి వేధింపులకు గురిచేస్తున్నాయి.

ఫైనాన్స్ కంపెనీలు రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు విరుద్ధంగా వసూళ్ళకు తెగబడి అనేక రకాలుగా హింసిస్తున్నారు. జిల్లాలో అప్పులు తీసుకున్న పేదలు తీవ్ర మానసిక ఒత్తిడి గురవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలి. ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దోపిడీకి కళ్లెం వేయాలి. కౌలు రైతులకు ఇతర పేదలకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పేదలు మరింత దోపిడీకి గురవుతారు.

సిహెచ్ గంగయ్య, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి

విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ వి శ్రీనివాస్

రాయల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక రాయల్ జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాజుగారిపాలెం సీనియర్ ఎంపిసి విద్యార్థి ఓబులశెట్టి దిలీప్ వెయ్యికి 989 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. పి లక్ష్మి శరణ్య 976, పి దేవిశ్రీ 973, మరో 23 మంది 900, బైపీసీలో వెయ్యికి 940 మార్కులు సాధించి బి సౌమ్యశ్రీ ప్రథమ స్థానం, షేక్ సమీరా 938, కె శ్రీలక్ష్మి 925, సీనియర్ సిఈసిలో బద్దేటి అనూహ్య 964, డి రామలక్ష్మి 923, జూనియర్ ఎంపీసీలో 470కి 464 మార్కులు సాధించి సాయి భవ్యశ్రీ ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ వీరగంధం శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రావి అంకమ్మ చౌదరి, అధ్యాపకులు అభినందించారు.

సత్తా చాటిన హర్షిణి విద్యార్థులు

స్థానిక హర్షిణి కళాశాల సీనియర్ ఎంపీసీ విద్యార్థిని షేక్ షీ రున్నీసా వెయ్యికి 988, రాజుగారిపాలెంకు చెందిన యు శ్రావణి 986, బి భాను ప్రకాష్ 984, జూనియర్ ఎంపిసిలో పి హృదయ బాబు 470కి 465, కె నీలిమ 463, ఎం అమృత 462, కోలలపూడి ఐ సూర్య 462 మార్కులు సాధించి సత్తాచాటారు. కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు. వలపర్ల ఎంఎస్సార్ జూనియర్ కాలేజీ కి చెందిన సీనియర్ ఇంటర్ ఎంపీసీ విద్యార్థి షేక్ ఇబ్రహీం వెయ్యికి 959, షేక్ చాందిని 956 మార్కులు సాధించి సత్తా చాటారు.

విశ్రాంత ఆర్మీ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - బాపట్ల

అప్పికట్ల గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి అబ్బూరి వెంకటేశ్వర్లు (52) అనుమాస్పదంగా మృతి చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. దుర్వాసన వస్తుండడంతో స్థానికులు పోలీసులు అందించిన సమాచారం అందించారు. అనుమానాస్పద మృతిగా రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

బైపీసీలో శ్రీ గోవిందాంబిక టౌన్‌ఫస్ట్

ప్రజాశక్తి - అద్దంకి

ఝాన్సీ 425

నిహారిక 452

ఇంటర్ పరీక్ష ఫలితాలలో గోవిందాంబిక విద్యార్థులు జూనియర్ బైపిసిలో అత్యుత్తమ ఫలితాలతో టౌన్ ఫస్ట్ నిలిచారు. కళాశాలకు చెందిన చిలకల ఝాన్సీ 425 సాధించి ప్రథమ స్థానం, జూనియర్ ఎంపీసీలో 458 మార్కులను బాలం నిహారిక సాధించారని, 400 కుపైగా 6గురు విద్యార్థులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ బొడ్డు నాగార్జున తెలిపారు. సీనియర్ ఇంటర్లో పోతుగంటి చరిష్మా 977, ఉదయగిరి మౌనిక 963 మార్కులు సాధించారు. వీరితో బాటు 900కు పైగా 6గురు విద్యార్థులు సాధించారాని అకడమిక్ డైరెక్టర్ రామానాయుడు తెలిపారు.

లక్ష్మీ 466



తనుశ్రీ చౌదరి

అందె మధులత

సాద్వి కౌసల్య

చీరాల : విజ్ఞాన భారతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేజర్ తోట రోశయ్య తెలిపారు. జూనియర్ ఎంపిసిలో పొట్టూరి సురవందిత లక్ష్మీ 466, సప్రమ్ సృజనా శంకర్, నాసిక అనీష్ సూర్య 465, జూనియర్ బైపిసిలో వేమ చరణ్ దత్త 432, షేక్ రజీనా 426, సీనియర్ ఎంపిసిలో శిరిగిరి తనుశ్రీ చౌదరి, అందె మధులత, యారాసు సాధ్వి కౌసల్య వెయ్యికి 984, బైపిసిలో గొర్రెముచ్చు నిర్మలాదాస్ వెయ్యికి 963 మార్కులు సంపాదించినట్లు తెలిపారు. సభలో డైరెక్టర్స్ టి భూపేంద్రరావు, ఎం బ్రహ్మయ్య, జి సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ జి రామాంజనేయులు, ప్రిన్సిపాల్ పి నాగమల్లేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

భట్టిప్రోలు : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక కెఎస్‌కె కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం 196 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 174తో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 182 హాజరు కాగా 171 మందితో 94శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎంఎల్ సునీత తెలిపారు. సీనియర్ ఎంపిసి విద్యార్థిని కె కవిత 952, బైపీసీ విద్యార్థిని కె కుసుమ 967, హెచ్ఇసి విద్యార్థిని కె చంద్రలీల 959 సాధించగా ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని వి చంద్రిక 37, బైపీసీ విద్యార్థిని పి సంధ్య 405, హెచ్ఇసి విద్యార్థిని 405 మార్కులతో కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు.

కె కుసుమ

కె చంద్రలీల

కె కవిత

మేదరమెట్ల : ఇంటర్ ఫలితాల్లో మేదరమెట్లకు చెందిన పట్టాన్ అహ్మద్ రియాజ్ ఖాన్ 987 సాధించి మండలంలో టాపర్‌గా నిలిచారు. తండ్రి సర్దార్ ఖాన్ సంతోషంగా ఉందని తెలిపారు.

రియాజ్ ఖాన్

వేటపాలెం : ఇంటర్ ఫలితాల్లో స్థానిక బిబిహెచ్ కళాశాల విద్యార్థులు విజయ దుంధుభి మోగించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 113 మందికి 91 మందితో 80.5శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో టి కృష్ణప్రియ 470కి 465, ఆర్ నాగచైతన్య 464, ఎ ప్రశాంత్ కుమార్ 462, షేక్ ముసా?న్ 462, టిజైరామ్ 461 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 76 మందికి 68 మందితో 89.5శాతం ఉత్తీర్ణత సాధించారు. సజ్జ సాత్విక్ వెయ్యికి 988, గుత్తి సాయి సాద్విస్ 983, షేక్ సుభాని 983 మార్కులు సాధించారు. విద్యార్థులను కాలేజీ ప్రెసిడెంట్ బండ్ల అంకయ్యశెట్టి, వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబరేశ్వర బాబు, కరెస్పాండెంట్ చల్లా వాసుదేవరావు, జాయింట్ సెక్రెటరీ బండ్ల రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ పి బాలసుబ్రహ్మణ్యం అభినందించారు.

టి కృష్ణప్రియ

విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సంఘం నూతన కమిటీ ఎన్నికలు యర్రగుంట కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అధ్యక్షునిగా కొరిటాల రామారావు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల శ్రీనివాస చిట్టిబాబు, కోశాధికారి పొందూరు దేవకీ నందన వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాపట్ల జిల్లా శాఖ2 అధ్యక్షులు రావుల బాపయ్య అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో అసోసియట్ అధ్యక్షులు గొట్టిపాటి వీరయ్య, గరిమిడి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పోపూరి శివరామ కోటేశ్వరరావు, చెన్నుపల్లి బసవయ్య, కందుల వెంకటేశ్వర్లు, తెలకపల్లి వెంకట రమణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి దుడ్డు రాజేంద్ర బాబు, కార్యదర్శులుగా మర్రి కోటేశ్వరరావు, కోటపాటి రామయోగి, మోటుపల్లి అంకయ్య, గౌరవ అధ్యక్షులుగా రావుల బాపయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ ఎన్నికల అధికారిగా యూవి గోపాలరావు, మురళీధరరావు వ్యవహరించారు.

వెలుగు సిబ్బందికి పీడీ అభినందన

ప్రజాశక్తి - పంగులూరు

స్త్రీ నిధి రుణాల పంపిణీలో పంగులూరు మండలం ప్రథమ స్థానంలో ఉందని డిఆర్‌డిఎ పిడి కె శ్రీనివాసరావు అన్నారు. సిబ్బంది నిబద్ధత, నిజాయితీతో పనిచేయటం వలన మంచి ఫలితాలు సాధించారని అన్నారు. ఈ మేరకు బాపట్లలో జరిగిన ఒక కార్యక్రమంలో పంగులూరు వెలుగు కార్యాలయ సిబ్బందికి జ్ఞాపిక అందజేశారు. ఎపిఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో రూ.8.30కోట్ల స్త్రీనిధి రుణాలు డ్వాక్రా మహిళలకు అందజేశామని చెప్పారు. సీసీలు చాట్ల సాల్మన్, చంద్రశేఖర్, సురేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వివిధ రంగాల్లో సమాజ హితం కోసం పాటుపడిన వారికి ఇచ్చే అబ్దుల్ కలాం జాతీయ సేవ రత్న అవార్డు 2025ను వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్‌కు కృతి ఫౌండేషన్ స్థాపించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఎంపిక చేశారు. ఏప్రిల్ 13న చీరాలలోని మున్సిపల్ బాయ్స్ హై స్కూల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అరుణ కుమారి, వాకా హరిప్రసాద్, కుర్ర రామారావు, ఎస్టేట్ బాబు, కుటుంబరావు అభినందనలు తెలిపారు.

బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల భవనం

పురపాలక పాఠశాలకు 130 ఏళ్లు

ప్రజాశక్తి - బాపట్ల

నూట ముప్పై ఏళ్ళ చరిత్ర గల బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు ఈనెల 13న జరుగనున్నాయి. పద్మ భూషణ్, పద్మ విభూషణ్ బిరుదాంకితులకు అక్షరాలు నేర్పిన చరిత్ర ఈ పాఠశాలకు ఉంది. తెలుగు భాష పుట్టుక గురించి చెప్పుకోవాలంటే ముందుగా బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను స్మరించుకోవాల్సిందే. పాఠశాల విద్యార్థి రాయప్రోలు సుబ్బారావు మా తెలుగు తల్లి అనే పదాన్ని మొట్ట మొదటిసారిగా ప్రయోగించారు. అందుకే బాపట్ల ప్రాంతం తెలుగు తల్లికి పుట్టినిల్లు అయింది. ఈనెల 13న పాఠశాల పూర్వ విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనేక మంది పూర్వ విద్యార్థులను పూర్వ విద్యార్థుల సంఘం సత్కరించనున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

ప్రజాశక్తి- చీరాల

పట్టణంలోని కారంచేడు రైల్వే గేట్ సెంటర్లో వెస్లీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నోవాహు నేత్రుత్వంలో మెగా రక్తదాన శిబిరం సంపత్, సందీప్ శనివారం నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం చేశారు. కంచర్ల చిట్టిబాబు, సల్లూరి సత్యానందం, గొట్టిపాటి ఎబినేజర్, పైడి రాజేష్, సల్లూరి అనిల్, ఎరిచర్ల డాని, యాతం బాబు, దేవతోటి అర్జున్ పేర్కొన్నారు.

ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి

పాకల ఎస్సీ కాలనీలో ఆర్ఓ ప్లాంట్ల ప్రారంభం

ఆర్ఓ ప్లాంటును ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, పి4 తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం రాత్రి శింగరాయకొండ మండలం పాకల ఎస్సీ కాలనీలో రూ.12 లక్షల విలువైన రెండు ఆర్వో ప్లాంట్లను ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిపి పురస్కరించుకొని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. దళిత కాలనీలోని రెండు వాటర్ ప్లాంటును ఆల్ఫా మెరైన్ సంస్థ, సెవెన్ హార్స్ ఫిట్నెస్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడింది టిడిపినే అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే ఎస్సీ కాలనీల్లో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పాకల తీరం వెంబడి పర్యాటక రంగంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలోని పాకల అభివృద్ధి చెందిందన్నారు. పాకల సముద్రం దగ్గర మూడు కోట్ల రూపాయలతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడతామన్నారు. టూరిజం బోర్డు చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో టూరిజంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైకం చంద్రశేఖర్, పంచాయతీరాజ్ డిఇ రవికుమార్, కోట శ్రీహరి, ట్రాన్స్కో ఏఈ సాంబశివరావు, పాత శింగరాయకొండ ఉపసర్పంచ్ నక్కా బ్రహ్మేశ్వర రావు, అంబటి కోటేశ్వరరావు, బత్తుల రాజగోపాల్ రెడ్డి, షేక్ సంబానీ భాష, కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు, సుదర్శి ప్రసాదరావు, శీలం సుబ్రహ్మణ్యం, పసుపులేటి శేషు, గర్నిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకంలో పాల్గొన్న శిద్దా కుటుంబ సభ్యులు

ముగిసిన హరిహర క్షేత్రం వార్షికోత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బిఎన్

ప్రజాశక్తి-చీమకుర్తి

శ్రీ హరిహర క్షేత్ర 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. శనివారం మహా పూర్ణాహుతి, మహాకుంబాభి షేకం, నగరోత్సవ కార్యక్రమాలు తిలకించడానికి భారీ సంఖ్య లో భక్తులు తరలి వచ్చారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ శృతి దంపతులకు వేద పండి తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు లక్ష్మీ పద్మావతి దంపతులు స్వామి వారికి విలువైన కానుకలు అందజేశారు. శ్రీదేవి, భూదేవిలకు బంగారు ఆభరణాలు, రజిత ఆభరణాలు సమ ర్పించారు. గత రెండు రోజులుగా నిత్య హోమాలు, యజ్ఞాలు నిర్విఘ్నంగా కొనసాగాయి. వేద పండితులు కృష్ణ శర్మ ఆధ్వ ర్యంలో కలశ ప్రదక్షణ, వేద పండితుల మంత్రోత్సవాల మధ్య మహా పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ నాయకులతో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించారు. శిద్దా రాఘవ రావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు.

ఘనంగా నగరోత్సవం

దేవతల ఉత్సవ విగ్రహాలతో సాయంత్రం నగర ఉత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. హరిహర క్షేత్ర సెంటర్ నుంచి మె యిన్ రోడ్డు గుండా శివాలయం వరకు నగర ఉత్సవ కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమాలలో శిద్దా పాండురంగారావు దంపతులు, సిద్ధ బాలాజీ దంపతులు, సురేష్ దంపతులు, సుధా సుధాకర్ దంపతులు, సిద్ధ వెంకటేశ్వర రావు, సిద్ధ పవన్ కుమార్, టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, మన్నం ప్రసాదరావు, ఎడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ గిరిబాబు, ఫణి కుమార్ పాల్గొన్నారు.

నేడు మద్దిపాడులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మద్దిపాడు

శ్రీ కాకుమాను అయ్యన్న మెమోరియల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు కాకుమాను శశికిరణ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఒంగోలుకు చెందిన ఎయిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో మద్దిపాడులోని శ్రీ నటరాజ కళాకేంద్రం వద్ద ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరవుతారని రోగులు వచ్చేటప్పుడు తమ పాత రిపోర్టులను తీసుకురావాలని సూచించారు. బీపీ, షుగర్, ఈసీజీ గుండె పరీక్షించి ఉచితంగా మందులు ఇస్తారని తెలి పారు.

ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మహామందాపురం ఉన్నత పాఠశాలలో ముందస్తు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం యాతం శ్రీనివాసరావు అంబేద్కర్ జీవిత విశేషాలను వివరించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

అంబేద్కర్ జయంతికి ఏర్పాట్లు

హనుమంతునిపాడులో సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి కత్తి తిరుపాలు, మురహరి నరసయ్య ఆధ్వర్యంలో రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహ మెట్ల కొరకు లింగంగుంట్ల టిడిపి నాయకులు బుసి కోటిరెడ్డి రూ.15 వేలు విరాళం అందజేసినట్లు తెలిపారు.

మార్క్సిస్టు యోధులు మాకినేనికి ఘన నివాళి

మాకినేనికి నివాళులర్పిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మార్క్సిస్టు యోధులు, సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు మాకినేని బసవపున్నయ్య 33వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ నేతలు ఘన నివాళులు అర్పించారు. శనివారం పార్టీ జిల్లా ప్లీనరీనకు హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు ఒంగోలు సుందరయ్య భవనంలో బసవపున్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధునిగా, తెలంగాణ ఉద్యమ నేతగా, మార్క్సిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా విశిష్ట సేవ లు అందించిన బసవపు అన్నయ్య నవతరానికి ఆదర్శమని మాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జివి కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వై.సిద్దయ్య, జాలా అంజయ్య, ముప్పరాజు కోట య్య, పెంట్యాల హనుమంత రావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం రమేష్, వి బాలకోటయ్య, బి రఘు రామ్, జుజ్జూరి జయంతి బాబు, ఎంరమేష్, కిలారి పెద్దబ్బాయి, బంకా సుబ్బారావు, టి రంగారావు, కె జి మస్తాన్, ఊసా వెంకటేశ్వర్లు, రఫీ, కంకణాల రమాదేవి, పెంట్యాల కల్పన, ఉబ్బా ఆదిలక్ష్మి, ఊసా రాజ్యలక్ష్మి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-కొండపి: స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిం చాలని కొండపి సీఐ సోమశేఖర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ సిబ్బందితో డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సిబ్బంది కచ్చితంగా ప్రతిరోజు శారీరక వ్యాయామం చేసి ఫిట్నెస్ మెరుగు పరుచుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో మరిపూడి ఎస్సై రమేష్ బాబు, కొండపి ఏఎస్ఐ అంకారావు, సిబ్బంది పాల్గొన్నారు.